## పెద్దల సబ్బాతుబడి పాఠములు

# యేసునందు విశ్రమించు

## మూడవ త్రిమాసం



**జూలై, ఆగష్టు, సెప్టెంబరు - 2021**


గ్రంథకర్తలు :

**జెరాల్డు మరియు చంతల్ క్లింగ్ బెయిల్**

అనువాదం :

**చింతా ప్రకాష్**

# విషయ సూచిక


| | | పేజీ నెం. |
|---|---|---|
| 1. | పనిలో నిమగ్నమైన మన జీవితాలకు అవసరమగు విశ్రాంతి ...... జూన్26- జూలై 2 | 7 |
| 2. | విశ్రాంతిని నిరాకరించుట ..............................................జూలై 3-9 | 15 |
| 3. | విశ్రమించుటకు మనమెందుకు తిరస్కరిస్తున్నాము........ జూలై 10-16 | 23 |
| 4. | నిజమైన విశ్రాంతిని పొందుటకు చెల్లించిన మూల్యమెంత?............జూలై 17-23 | 31 |
| 5. | నాయొద్దకు రండి.......................................................జూలై 24-30 | 39 |
| 6. | విశ్రాంతి మరియు కుటుంబము.......................జూలై 31-ఆగష్టు 6 | 48 |
| 7. | విశ్రాంతి, స్నేహబంధాలు, స్వస్థత ...............................ఆగష్టు 7-13 | 56 |
| 8. | విశ్రమించుటకు స్వేచ్ఛ ఇవ్వబడెను ..........................ఆగష్టు 14-20 | 65 |
| 9. | విశ్రాంతిని పొందుటకు ఆహ్వానము ..........................ఆగష్టు 21-27 | 73 |
| 10. | సబ్బాతు విశ్రాంతి ...................................ఆగష్టు 28-సెప్టెంబరు 3 | 82 |
| 11. | ఆశించిన ప్రకారము చాలా హెచ్చుగా.....................సెప్టెంబరు4-10 | 91 |
| 12. | పారిపోవుచున్న ప్రవక్త ........................................సెప్టెంబరు 11-17 | 101 |
| 13. | యేసు యొక్క వాగ్దానములపై ఆధారపడుట.... సెప్టెంబరు18-24 | 110 |

సంపాదక వర్గము

| | | |
|---|---|---|
| సంపాదకుడు | : | **సొరయ హూమయూని** |
| సహాయ సంపాదకుడు | : | **మార్జీ ఇంగ్లీష్** |
| సహ సంపాదకుడు | : | **షారోన్ థామస్ క్రూస్** |
| ప్రచురణకర్త | : | **లియో అలెగ్జాండర్ గ్రీవ్** |
| కళ మరియు కూర్పు | : | **లార్స్ జెస్టినన్** |
| పసిఫిక్ ప్రెస్ కోఆర్డినేటర్ | : | **వెండీ మార్కమ్** |
| ఎలెన్ జి వైట్ ఎస్టేట్ | : | **డ్వెయిన్ ఎస్ మాండ్** |

పెద్దల సబ్బాతుబడి బైబిలు అధ్యయన దర్శిని సెవెంతు-డె ఎడ్వెంటిస్టు జనరల్ కాన్ఫరెన్సు వారి ఆధ్వర్యమున తయారు చేయబడింది. ప్రపంచ వ్యాప్తంగా నున్న సబ్బాతుబడి మాన్యుస్క్రిప్ట్ ఇవాల్యుయేషన్ కమిటీ సభ్యులు కన్సల్టింగు సంపాదకులుగా వ్యవహరిస్తారు. అందువలన గ్రంథకర్త ఉద్దేశాలు, తలంపులు పూర్తిగా అధ్యయానికి రావు.

సులభంగా అవగాహన కొరకు సిద్ధపర్చబడిన ఈ పెద్దల సబ్బాతుబడి పాఠములు త్రీ ఏంజిల్స్ డెఫ్ మినిస్ట్రీస్, పోస్టుబాక్సు 1946, గ్రీన్‌బెల్ట్, ఎం.డి.20768 వారి సహకారముతో సిద్ధపర్చబడినవి.


సంపాదక కార్యాలయము

**12501 ఓల్డ్ కొలంబియా పైక్**

**సిల్వర్ స్ప్రింగ్, మేరీలాండు-2094**

వెబ్‌సైట్: http:./www.absg.adventist.org


సెవెంత్-డె ఎడ్వంటిస్టు తెలుగు సంఘాలకు వారి యాజమాన్యం తరఫున పంపిణీ నిమిత్తం ఈస్టు సెంట్రల్ ఇండియా యూనియన్ ఆఫ్ యస్.డి.ఎ. హైదరాబాద్, సబ్బాతుబడి శాఖ డైరెక్టర్ **పాస్టరు ఉదయ్ చంద్ర** గారి ద్వారా ముద్రించబడిన పెద్దల సబ్బాతుబడి పాఠాలు.

ఫోన్ : 040-23200079, 23201832


**డి.టి.పి, ముద్రణ :**

వంశీ గ్రాఫిక్స్ & ప్రింటర్స్, విజయవాడ.

# పరిశుద్ధ సబ్బాతుబడి కార్యక్రమము

**మొత్తము 90 నిమిషాల కార్యక్రమము ఉ॥ 9.30 నుండి 11 గం॥ల వరకు**

10 నిమిషాలు ప్రార్ధన చేసి, 4 లేక 5 కీర్తనలు పాడించవలెను

| సమయము | కార్యక్రమము | సూచనలు | పాల్గొనే వారి పేరు |
|---|---|---|---|
| 2 నిమిషాలు | మౌన ప్రార్ధన | | వేదిక మీద యున్నవారు |
| 3 నిమిషాలు | ఆహ్వానము | (ఆహ్వానించువారి పేరు) | .............................. |
| 3 నిమిషాలు | ప్రారంభ కీర్తన | (నెంబరు, పాట పేరు) | .............................. |
| 2 నిమిషాలు | వేద పఠనము | (చదువు వారి పేరు) | .............................. |
| 2 నిమిషాలు | ప్రారంభ ప్రార్ధన | (చేయువారి పేరు) | .............................. |
| 15 నిమిషాలు | సాక్ష్యం, నేచర్ టాక్ | (చెప్పవారి పేరు) | .............................. |
| 3 నిమిషాలు | ప్రత్యేక కీర్తన | (పాడువారి పేరు) | .............................. |
| 10 నిమిషాలు | మిషన్ పొలపు వార్తలు | (చదువువారి పేరు) | .............................. |
| 3 నిమిషాలు | ప్రత్యేక పాట | (పాడువారి పేరు) | .............................. |
| 30 నిమిషాలు | సబ్బాతుబడి పాఠము | (చెప్పవారి పేరు) | .............................. |
| 3 నిమిషాలు | సబ్బాతుబడి కానుకలు, కీర్తన | | .............................. |
| 2 నిమిషాలు | కానుకల ప్రార్ధన | (చేయువారి పేరు) | .............................. |
| 3 నిమిషాలు | ముగింపు కీర్తన, ప్రార్ధన | (చేయువారి పేరు) | .............................. |

**సూచనలు :**

1. సభ్యులందరూ వారమంత సబ్బాతుబడి పాఠమును చదివి, అర్ధము కాని విషయములను అడిగి తెలుసుకొనవలెను.
2. హాజరు తీసుకొని, ప్రార్ధనతో ప్రారంభించి, క్లుప్తముగా అర్ధగంటలో పాఠమును బోధించి, ప్రార్ధనతో ముగించవలెను.
3. పై కార్యక్రమమును సబ్బాతుబడి నాయకులు నడిపించవలెను.
4. సబ్బాతుబడి కానుకలను సబ్బాతుబడి ట్రెజరర్ లెక్కించి, క్రింద వ్రాయవలెను.

| | | | |
|---|---|---|---|
| తేది : ------------- | మొదటి వారము | రూ॥ | ------------- |
| తేది : ------------- | రెండవ వారము | రూ॥ | ------------- |
| తేది : ------------- | మూడవ వారము | రూ॥ | ------------- |
| తేది : ------------- | నాల్గవ వారము | రూ॥ | ------------- |

ట్రెజరర్ ............................................................ పాస్టరు ..................................................

# ఉపోద్ఘాతం : యేసునందు విశ్రమించు

## విస్తారమైన పనిలో ఉన్న మరియు అలసిపోయిన వారికి విశ్రాంతి

మృదువుగా సాగిపోతున్న ఒక విమాన ప్రయాణమునకు సంబంధించి ఒక సమయములో ప్రయాణికులను ఉద్దేశించి ఆ విమాన నావికుడు ఆందోళన కలిగించే ప్రకటన ఒకటి చేశాడు. “ఇప్పుడు మన విమానము తుఫాను వాతావరణముగుండా ప్రయాణించబోవుచున్నది. కావున మీరందరు కదలకుండా సీటు బెల్టులను బిగించుకొని కూర్చోండి” అని హెచ్చరించాడు.

అంతలోనే ఆ విమానము తుఫాను వాతావరణములో ప్రవేశించడంతో పాటు దానిలో ఏర్పడిన కుదుపులకు పైన అమర్చిన సామానులు చెల్లాచెదురుగా పడిపోవడం మరియు ప్రయాణికులు భయాందోళనకు గురై బిగ్గరగా కేకలు పెట్టడం సంభవించింది. అట్టి భయానక పరిస్థితిలో ఒక చిన్న బాలిక ప్రశాంతముగా కూర్చొని తన ఎదుట ఉన్న మడత బల్లపై తెల్ల కాగితము మీద చక్కగా బొమ్మలు గీస్తూ, అప్పుడప్పుడు తన ప్రక్కనున్న కిటికిలో నుండి కనిపిస్తున్న మెరుపులను చూస్తుంది.

చివరికి విమానము క్షేమముగా నేలపై దిగింది. ప్రయాణికులు ఆనందముతో చప్పట్లు కొట్టారు. విమానము సురక్షితంగా భూమిని చేరుకున్నందుకు కృతజ్ఞతలు తెలియపర్చారు. ప్రయాణికులు విమానము నుండి దిగిపోయే సమయములో ఒక ప్రయాణికుడు ఆ చిన్న బాలికవైపు చూసి, “మేమందరము భయపడుతుండగా నీకెందుకు భయము కలుగలేదు?” అని అడిగాడు. అందుకు ఆ బాలిక “ఈ విమానము నడిపించే నావికుడు నా తండ్రి గారు, నన్ను క్షేమముగా ఇంటికి తీసుకొని వెళ్తాడని నాకు తెలుసు” అని చెప్పింది.

మనమందరము ఆ విమానములో ఉన్న ప్రయాణికుల వంటి వారమే. చాలా సందర్భాలలో మన పరలోకపు తండ్రి మనలను నడిపించే నావికుడని ఆయన మీద నమ్మకము పెట్టనందున భయపడుతూ ఉంటాము. అందుచేతనే మనకు విశ్రాంతి లభించదు. ఈ భూమి మీద అనేకులు రోజుకు 24 గంటలు వారములో 7 దినాలు విశ్రాంతి లేకుండా విస్తారమైన పనిలో నిమగ్నమైయుంటారు. అట్టి పరిస్థితులు వారిని భయాందోళనలకు గురి చేస్తాయి. భవిష్యత్తులో ఏమి సంభవించనైయుందో అనే భయము

మనలను వెంటాడుతుంది. చేయుచున్న పని విషయములో నిర్ణయించబడిన గడువు లేక హద్దులు చేరుకొనగలమో లేదో అని ఆందోళన పడుదురు. ఎదురయ్యే క్లిష్ట పరిస్థితుల్లో మన వివాహాలు నిలువగలవా? అనే ఆందోళన చాలా మందిలో ఉంటుంది. అనేక సందర్భాలలో దేవుని విడిచి పెడుతున్నాము కావున ఆయన మనలను ప్రేమిస్తూనే ఉంటాడా? అనే అనుమానము మనలను భయపెడుతూ ఉంటుంది.

ఈ త్రిమాసములో మనకు ఎదురయ్యే భయాందోళనలను గూర్చి అధ్యయనము చేయబోవుచున్నాము. యేసును వెంబడించే వారికి ఆయన ఈ వాగ్దానములను చేయుచున్నాడు. "దొంగ దొంగతనమును హత్యను, నాశనమును చేయుటకు వచ్చును గాని మరి దేనికినిరాడు. గొఱ్ఱెలకు జీవము కలుగుటకును అది సమృద్ధిగా కలుగుటకును నేను వచ్చితినని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను" (యోహాను 10:10).

విశ్రాంతి మనలను అనేక బైబిలు సత్యాలు, బోధనలతో జతకలుపుతుంది. దేవుడు మనలను సృజించాడు మరియు రక్షిస్తాడు అనే విషయాలను గ్రహించుటకు విశ్రాంతి సహాయపడుతుంది. విశ్రాంతి అంశము దేవుని యొక్క కృపను గూర్చి, ఆయన అనుగ్రహించు క్షమాపణ గూర్చి వివరిస్తుంది. సబ్బాతును గూర్చి తెలుసుకొనుటకు సహాయపడుతుంది. "విశ్రాంతి" అనే అంశము ద్వారా యేసు యొక్క రెండవ రాకడ గూర్చి వివరముగా తెలుసుకొనబోవుచున్నాము.

యేసును వెంబడించే వారిని ఆయన యొద్దకు వచ్చి విశ్రాంతిని పొందమని ఆహ్వానించెను (మత్తయి 11:28). ఆయన ఈ భూమి మీద జీవించినపుడు జనులను మాత్రమే కాకుండా నేడు జీవిస్తున్న మనలను కూడా ఆహ్వానిస్తూ, ఆయన అనుగ్రహించే విశ్రాంతిని అందుకోమని కోరుచున్నాడు. పరలోకపు తండ్రి యేసు ద్వారా మనలను తన గృహమునకు క్షేమముగా నడిపించును.

జెరాల్డు మరియు చంటాల్ క్లింగ్ బెయిల్ అనే వారిరువురు కలిసి ఒక బృందముగా పనిచేయుటకు ఇష్టపడ్డారు. వారిరువురు వేర్వేరు ఖండములలో జన్మించారు. చంటాల్ దక్షిణాఫ్రికా దేశమునకు చెందినవాడు, జెరాల్డు జర్మనీ దేశములో పెరిగాడు.

చంటాల్ ఎలెన్ వైట్ ఎస్టేట్‌కు డైరెక్టరుగా పనిచేస్తున్నాడు. జెరాల్డు ఎడ్వంటిస్టు రివ్యూ సువార్త పరిచర్యలో సంపాదకుడుగా పనిచేస్తున్నాడు. జెరాల్డు ఆంద్రూస్ విశ్వ విద్యాలయములో పాత నిబంధన గ్రంథము మరియు పురాతన మధ్య ప్రాచ్య దేశాలకు సంబంధించిన అధ్యయన విభాగములలో ఆచార్యుడుగా కూడా పనిచేయుచున్నాడు.